AIJRELPLS VOLUME 8, ISSUE 1 (2023, JAN/FEB) (ISSN-2456-3897)ONLINE
Anveshana's International Journal Of Research In Education, Literature, Psychology And Library Sciences

# మహబూబ్‌నగర్ జిల్లా మెట్ల కిన్నెర కథాగానం - డక్కలి వారి పాత్ర

**యం.రవి కుమార్**

పరిశోధక విద్యార్థి,

జానపద కళల శాఖ,

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,

హైదరాబాద్.

చారిత్రక గేయగాథలను జానపదులు పాడుతారు. ముఖ్యంగా డక్కలి కళాకారులు యేళ్ళతరబడి పాడుతూ జీవిస్తున్నారు. ఈ గాథలకు ప్రచారం కల్పిస్తున్నారు. చరిత్రలో ఎంతో ప్రాముఖ్యం వున్న ఈ కథలు పాటరూపంలో భద్రపర్చబడ్డాయి. మరీ సమీప కాలంలో ఈ కథలు నిజంగా జరిగాయి. ఇవేవీ కాల్పనికమైనవి కావు. "చారిత్రక గేయగాథలు చరిత్ర నిర్మాణం విషయంలో తక్కిన మౌలిక సంప్రదాయరీతులకన్నా ఎక్కువగా సహకరిస్తాయి. వ్యక్తుల గురించి ప్రచారంలో వున్న వీరగాథలుగానీ, సంఘటనలని ప్రధానంగా చేసుకొని వెలువడిన గాథలుగానీ, మతగాథలు, అద్భుతగాథల కన్న ఎక్కువ చరిత్రకాంశాల్ని అందించ గలుగుతాయి. కల్పనకి తక్కువ అవకాశం వుండే ప్రక్రియ కూడా ఇది. గాఢత ` అంతరార్థాలు ` అన్యాపదేశం వంటివి కూడా తక్కువగా ఉండడం వల్ల చారిత్రక గేయగాథల పరిశీలన ఎంతో ఉంది"1 (జయధీర్ తిరుమల్‌రావు 1994: 21). ఇవి నిజంగా పాలమూరు జిల్లాలోని పల్లెల్లో జర్గిన వాస్తవ సంఘటనలను డక్కలి కళాకారులు కిన్నెరమెట్లమీద ఆలాపిస్తూ బతికిస్తున్నాడు. అలాంటి కథల్లో పండగ సాయన్న కథ విశిష్టమైంది. అలాగే, మీరాసాహెబ్ కథ, వీరవనిత గున్నమ్మ, మండ్లోల కురుమయ్య, వెంగళ్‌రెడ్డి కథ పాలమూరు జిల్లాలో పాడుకునేవి. ప్రచారంలో వున్న చారిత్రక గేయగాథలు. ఈ గేయగాథలను డక్కలి కళాకారులు మెట్ల కిన్నెర వాయిస్తూ పాడుతారు.

## డక్కలి కళాకారులు - మెట్ల కిన్నెర:

డక్కలి కళాకారులు మాదిగ ఉపకులస్తులు. మాదిగ జాతికున్న అనేక ఆశ్రితకులాల్లో డక్కలి కులమొకటి. ఆదిజాంబవుడి డొక్కనుంచి పుట్టిన వాళ్లుకాబట్టి డొక్కలి కులస్తులయ్యారు. ఆ ఉచ్చారణలో 'డక్కలి' కులమైంది. ఆదిజాంబవపురాణం చెప్పుతారు. మాదిగలను తప్ప ఇతరులెవర్నీ ఆశ్రయించరు. ఈ దేశమూలవాసుల చరిత్రను ఇప్పటిదాకా భద్రపర్చిన కళాకారులు. మాదిగల సాంస్కృతిక జీవితంలో చాలా కీలకపాత్ర పోషిస్తారు. మాదిగ జాతి చరిత్రను పౌరాణిక రూపంలో చెప్తూ వస్తున్నారు.

**డక్కలి గోత్రాలు పదమూడు**

1. కర్నె 2. రేణుకుంట 3. దాకూరి 4. బాణాలు 5. పొట్టెటోళ్లు(పెట్టెటోళ్లు)

6. అంతనోళ్లు 7. మ్యాకలోళ్లు 8. అల్లమొళ్లు 9. శారగొండోళ్లు 10. గౌరారం

11. జడోళ్లు 12. నల్లవొగులోళ్లు 13. పొత్తుల సుట్టం

**డొక్కలి గోత్రాలలో అన్నదమ్ముల వరుస ఉన్నది**

1. బాణాల 2. దాకూరి 3. శారగొండోళ్లు 4. గౌరారం 5. మ్యాకలోళ్లు

ఈ ఐదు గోత్రాల వాళ్లు అన్నదమ్ముల వరస ఉన్నవాళ్లు. వీళ్లు ఒక్క ఇంటి నుండి ఇంకో ఇంటికి పిల్లను తెచ్చుకోవడం గాని ఇవ్వడం గాని ఉండదు. ఈ ఐదు గోత్రాలు కాకుండా వేరే గోత్రాలకు మాత్రమే వీళ్లు పిల్లను ఇవ్వడంగాని, లేదా తేవడం గాని జరుగుతుంది.

1. కర్నె 2. అల్లమొళ్లు (అల్లమొళ్లు) 3. పొట్టెటోళ్లు 4. రేణుకుంట

5. జడోళ్లు 6. నల్లి వొగులోళ్లు 7. అంతనోళ్లు

ఈ ఏడు గోత్రాల వాళ్లు కూడా అన్నదమ్ముల వరుస ఉన్నవాళ్లు. వీళ్లు కూడా ఈ ఏడు గోత్రాల నుండి పిల్లను తెచ్చుకోవడం గానీ, లేదా ఇచ్చుకోవడంగానీ ఉండదు. వీళ్లు కూడా ఈ ఏడు గోత్రాలు కాని మరో గోత్రం వారికే పిల్లను ఇవ్వడంగానీ లేదా తేవడం గాని ఉంటుంది.

**1. పొత్తుల సుట్టం :**

ఈ గోత్రం వాళ్లు ఒక్కరే వీళ్లకు అన్నదమ్ముల వరుస ఉన్న గోత్రాల వారు ఒక్కరు గూడా లేరు. ఈ గోత్రం వాళ్లు ఈ గోత్రం వాళ్లను తప్ప మిగతా పన్నెండు గోత్రాళ్ల నుండి పిల్లలను తెచ్చుకోవచ్చు, పిల్లలను ఇవ్వోచ్చు.

**డక్కలి పెండ్లి వరుస ఉన్న గోత్రాల వాళ్లు**

| ఈ గోత్రాళవాళ్లు | | ఈ గోత్రాలవాళ్లను పెండి చేసుకోవచ్చు |
|---|---|---|
| 1. | బాణాలు | కర్నె, అల్లమొళ్లు, పొట్టెటోళ్లు, రేణుకుంట, జడోళ్లు, నల్లవొగులోళ్లు, అంతనోళ్లు, పొత్తుల సుట్టం. |
| 2. | దాకూరి | కర్నె, అల్లమొళ్లు, పొట్టెటోళ్లు, రేణుకుంట, జడోళ్లు |

| | | |
|---|---|---|
| | | నల్లవొగులోళ్లు, అంతనోళ్లు, పొత్తుల సుట్టం |
| 3. | గౌరారం | కర్నె, అల్లమోళ్లు, పొట్టెటోళ్లు, రేణుకుంట, జడోళ్లు, అంతనోళ్లు, |
| | | నలవొగులోళ్లు, పొత్తులమెట్ట |
| 4. | శారగొండోళ్లు | కర్నె, అల్లమోళ్లు, పొట్టిటోళ్లు, రేణుకుంట |
| 5. | మ్యాకలోళ్లు | కర్నె, అల్లమోళ్లు, పొట్టిటోళ్లు, రేణుకుంట |
| | | జడోళ్లు, నల్లవొగులోళ్లు, అంతనోళ్లు, పొత్తులమెట్ట |
| 6. | పొత్తులసుట్టం | కర్నె, అల్లమోళ్లు, పొట్టెటోళ్లు, రేణుకుంట, జడోళ్లు |
| | | నల్లవొగులోళ్లు, అంతనోళ్లు, బాణాల, దాకూరి |
| | | గౌరారం, మ్యాకలోళ్లు |

ఇలాగ ఈ డక్కలి కులం వాళ్లు ఈ విధమైన వరుస ఉన్న పై కులాలతో పెండ్లి సంబంధాలు ఏర్పాటుచేసుకుంటాయి. ఈ గోత్రాల విధానానికి విరుద్ధంగా పిల్లను ఇవ్వడంగానీ, తేవడంగాని జరుగదు. అలా చేస్తే కులం తప్పు అవుతుంది. ఎందుకంటే, ఈ పద్ధతి కాకుండా పెండ్లిళ్లు చేసుకుంటే అన్న చెల్లెండ్లు పెండ్లి చేసుకున్నట్టు అవుతుంది. కాబట్టి ఈ వరుస ఉన్న గోత్రాల వాళ్ళకే పిల్లను ఇవ్వడం గానీ తేవడంగానీ జరుగుతుంది.

## డక్కలి కులంలో కొన్ని సామెతలు

1. డక్కలి భాష కలగూర గంప

2. మంగళి వెంటదొవుతే ఎంత ఉంటుందో

   డెక్కలి కులం చరి త్ర అంత ఉంటుంది

3. మలకయ్య అని పేరు చెబితే

   తలకాయ అని రాసిండంట

   తలకాయ కాదు అంటే మెడకాయని రాసిండంట.

ఊరు పటేల్ డక్కలి ఆయనను కొడుతే ఏమిలేని బీద డక్కలోని గొట్టినవు అన్ని మన్నుదీసి ఊరుపటేల్ మీద జల్లుతే తెల్లారెటాలకు సచ్చిండు. దాంతో డక్కలి వాడు మంతరిచ్చి మన్ను జల్లుతే పటేల్ జచ్చిండు అనే నానుడి వచ్చింది.

**"డక్కలోడు మంతరిచ్చి మన్ను జల్లుతే పటేల్ జచ్చాడు"**

మెట్ల కిన్నెర కళను వదలి వేసి బతుకు దెరువు కోసం వలసపోయిన డెక్కలి కళాకారులు మెట్ల కిన్నెర కళలను వదిలివేసి బతుకు దెరువు కోసం వలసపోయిన డక్కలి కళాకారులు.

1. రేణుకుంట మొగులమ్మ, డబ్ల్యు/ఓ రేణుకుంట బుగ్గయ్య, గ్రా॥ ముంజాతిపురం, మం॥ దోమ మహబూబ్‌నగర్.
2. దాకూరి చిన్నయ్య, ఎస్/ఓ. గొరయ్య, షాద్‌నగర్ గ్రామం.
3. నరసయ్య రేణుకుంట, గ్రాం॥ శివరాంపల్లి, బాబుల్‌రెడ్డి నగర్, శివరాంపల్లి రైల్వే స్టేషన్.
4. రేణుకుంట నరసయ్య, ఎస్/ఓ కథలయ్య, రేణుకుంట అనంతయ్య, ఎస్/ఓ కథలయ్య రేణుకుంట తిమ్మయ్య, ఎస్/ఓ కథలయ్య, గ్రా॥ మంపూర్ (మమాపూర్) మండల్, తొండూర్, రంగారెడ్డి జిల్లా.
5. కర్నె రామయ్య, ఎస్/ఓ ఎల్లయ్య, గ్రా॥ శంకర్‌పల్లి, మం॥ శంకర్‌పల్లి, రంగారెడ్డి
6. యాదయ్య, జిక్కెపల్లి, లచ్చనపూర్ గేట్, మం॥ కొడంగల్, మహబూబ్‌నగర్.
7. రేణుకుంట లాలయ్య, తమ్ముడు పోషయ్య, గ్రా॥ మక్తల్, మహబూబ్‌నగర్.
8. గురువయ్య, ఎర్ర సత్యం కాలనీ, పిల్లలమర్రి, మహబూబ్‌నగర్.
9. డాకూరి జానయ్య, ఎస్/ఓ బుగ్గయ్య, ఐజ (అయిజ) గద్వాల, మహబూబ్‌నగర్.
10. నరసయ్య, మాలాల గ్రా॥ కొడంగల్ మం॥, మహబూబ్‌నగర్.
11. ఆనంద్, షాద్‌నగర్ గ్రాం॥, మహబూబ్‌నగర్.
12. బాణాల రాములు, తెల్కపల్లి గ్రా॥, తెల్కపల్లి మం॥, మహబూబ్‌నగర్.
13. గౌరారం గోపాల్, మహబూబ్‌నగర్.

14. బుగ్గయ్య, శంకర్‌పల్లి గ్రా॥, షాద్‌నగర్ గ్రాం॥, మహబూబ్‌నగర్.

15. చిన్నయ్య, షాద్‌నగర్ గ్రా॥, మహబూబ్‌నగర్.

16. కిష్టయ్య, తొండూర్ గ్రా॥, మహబూబ్‌నగర్.

## మెట్ల కిన్నెర తయారీ విధానం - కావాల్సిన వస్తువులు

1. బిరటలు
2. సూలం
3. చిలుకపేట
4. బుర్రకాయలు (గుండు ఆనంకాయలు)
5. రెండు ఉక్కు తీగలు
6. వాల్ల జెగ్గలు
7. తేనెమైనం
8. ఎదురుబొంగు

మెట్లకిన్నెరను డక్కలి వాళ్లే తయారు చేసుకుంటారు. ఈ మెట్లకిన్నెర తయారు చేయడానికి నెల రోజులు పడుతుంది. మొదట ఎదురుబొంగుకు కిందవైపు ఎండిన గుండు ఆనంకాయలు మూడు తీగలతో బిగిస్తారు. రెండు కాయలు చిన్నగా ఉంటే వాటి మధ్యలో పెద్ద ఆనంకాయను కడతారు. తర్వాత ఎదురుబొంగుపై భాగమున తేనె మైనం పెట్టి వాల్లజగ్గలు మెట్లలాగ వరుసగా పేర్చి అతికిస్తరు.

ఎన్ని మెట్ల కిన్నెర కావాలంటే అన్ని మెట్ల లాగ వాల్ల జగ్గలు అంటిస్తారు. తర్వాత ఎదురుబొంగు కుడి చివర రంధ్రంలో చిలుకపీటను దూర్చి బిగ్గరగ బిగిస్తారు. అలాగే ఎడమ చేతివైపు బొంగు చివరన రెండు రంధ్రాలు పై భాగం నుండి కొట్టి ఆ రంధ్రాలలో ఒక బిరట, ఒక సూలం (బుద్ధిమంతుడు) దూర్చి బిగిస్తారు.

కుడివైపు బొంగు చివరన ఉండే చిలుక పీట నుండి రెండు ఇనుప తీగలు మెట్లలాగ పేర్చిన వాల్ల జగ్గల మీదుగా తెచ్చి ఒక తీగ బిరటకు బిగిస్తే రెండో తీగ సూలానికి బిగిస్తారు. బిరటకు ఉన్న తీగ పాట పాడుతుంటే తాళం వేయడానికి ఉపయోగిస్తే సూలానికి కట్టిన రెండో తీగ శృతి కలవడానికి మీటుతారు.

ఇలా మెట్ల కిన్నెర పచ్చి ఆనంకాయలు తెచ్చి ఎండబెట్టి, అదేవిధంగా పచ్చి బొంగు తెచ్చి ఎండబెట్టి, పెద్ద మాను చెక్క దెచ్చి చిలుక పీట వేయడానికి ఇలా అన్ని కలిపి నెల రోజులు పడుతుంది.

ఒక్క మెట్లకిన్నెర రూపం రావడానికి పక్క 30 రోజుల కాలం అవుతుంది.

## **మెట్లకిన్నెర కథలు :**

1. పండగ సాయన్న
2. పానుగంటి మియాసాబ్

3. మండ్లోళ్ళ కురుమన్న 4. ఎండవెట్ల పకీరయ్య

5. లంబాడోళ్ళ రామదాస్

మొదలగు కథలను డక్కలి వారు మెట్ల కిన్నెర వాయిస్తూ పాడతారు.

**మెట్లకిన్నెర ప్రదర్శన :**

తెల్లచొక్కా, పెద్దజుట్టు, పంచకట్టు, కోరమీసం, భుజం మీద శాలువా, నెత్తికి రుమాల, కాళ్ళకు కిర్రు చెప్పులు వేసుకొని, రెండు చేతులతో కిన్నెరను పట్టుకొని వాయిస్తూ మాదిగ వాడలలో పాడుతూ, తిరుగుతారు. నలుగురు కూడితే అక్కడే నెత్తిన ఉన్న రుమాల కింద పరచుకొని, సకలం ముకలం పెట్టుకొని తల ఆడిస్తూ, కథలో పాత్రకు అనుగుణంగా హావభావాలను ప్రదర్శిస్తూ, గట్టిగా గొంత్తెత్తి పాడుతారు. డక్కలి వారంతా నిరక్షరాస్యులే. మెట్ల కిన్నెరను వాయిస్తూ ఈ కథలను పాడతారు. చదువులేనప్పటికీ, సముద్రమంత పరిజ్ఞానం ఉంటది. అనేక చారిత్రక గాథలను, వీరగాథలను కంఠస్థం చేసి పాడుతుంటారు. ఒక్కొక్కసారి వాయిస్తున్నప్పుడు కథలో సందర్భం గుర్తుకు రాకపోతే అప్పటికప్పుడు కైకంటి పాటలను పాడుతారు. వీళ్ళు మాదిగల కోసం తప్ప, మరెవరికి పాడరు. తాగే ఈత కల్లు నుండి సంతలో అమ్మే గాజుల వరకు ప్రతి సన్నివేశాన్ని పాటగా అల్లుతారు. ఆ గాథలను మరింత రక్తికట్టిస్తూ నాటి ఘటన కళ్ళ ముందే కదలాడినట్లు అనుభూతిని కలిగిస్తారు. మాదిగల గ్రామదేవతల పండుగల సందర్భంగా డక్కలి వారు పాడే రాగయుక్తమైన పాటలకు, కంచు కంఠాలకు ఎవ్వరైన మంత్రముగ్ధులు కావలసిందే. తమను తాము మైమరచిపోవలసిందే.

**మెట్లకిన్నెర రకాలు :**

1. ఏడు మెట్లకిన్నెర 2. తొమ్మిది మెట్లకిన్నెర

3. పన్నెండు మెట్లకిన్నెర 4. పద్నాల్గు మెట్లకిన్నెర.

ఇలా నాలుగురకాల మెట్లకిన్నెరలు ఉన్నాయి. ఎన్ని మెట్లు పెట్టి తయారుచేసుకుంటే అన్ని మెట్లకిన్నెరలు ఉంటాయి.

చివరగా పద్నాలుగు మెట్లకిన్నెర ఉన్నదంటే స్వరాలు ఏడు కాదు పద్నాలుగు అని అర్థం అవుతుంది. అంటే మెట్లకిన్నెర వాయించే డక్కలి కులస్థులకు పద్నాలుగు రకాల స్వరాలు తెలుసని స్పష్టం అవుతుంది.

ఇప్పుడు వాయించే శాస్త్రీయ సంగీతంలోని వీణకు, వెస్ట్రన్ సంగీతంలో వాయించే గిటారుకు, మెట్లకిన్నెర వాద్యమే పునాది. కాని ఇంకా శాస్త్రీయ సంగీతం వీణగానీ, వెస్ట్రన్ మ్యూజిక్ గిటారుగానీ మెట్లకిన్నెరలో ఉన్న పధ్నాలుగు స్వరాలను పలికించే బేస్ లేదు. అంటే ఈ రెండు వాద్యాలకంటే జానపద వ్యాదమైన డక్కలి కులస్థుల మెట్లకిన్నెర వాధ్యమే సంగీత స్వరాలలో ఎంతో ముందుంది అని తేలిపోయింది.

కిన్నెర వీళ్ళ వాయిద్య పరికరం. వీణలో ఏడు మెట్లు మాత్రమే వుంటాయి. కానీ, డక్కలి వాళ్ళు వాయించే కిన్నెరలో 12 మెట్లున్నాయి. ఈ కిన్నెరను వీళ్లే తయారుచేసుకుంటారు. ఇలాంటి పరికరం ప్రపంచంలో ఎక్కడా కన్పించదు. ఆదిలో కిన్నెరను సృష్టించింది మేమేనని బలంగా వాదిస్తారు. అయితే, డక్కలి కులస్తులు ప్రజాపక్షపాతులు. ప్రజలకు మేలుచేయాలని త్యాగం చేసిన వారి గురించి గాథలు సృజించారు. ఆ గేయగాథలను శ్రావ్యంగా వీనుల విందుగా కిన్నెర మీటుతూ ఊరూర తిరుగుతూ పాడుతారు.